This question paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | Code No. 42/S/A/T

# TELUGU

# తెలుగు

# (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

సూచనలు :

1 అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.

2 ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.

3 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి.

సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.

4 సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.

5 సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.

6 ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 42/S/A/T** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU
# తెలుగు
# (205)

సమయం : **3** గంటలు | గరిష్ఠ మార్కులు: **100**

గమనిక:

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచించబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు: వీటి సమాధానాలు మీ జవాబుపత్రంలో గుర్తించండి. **10 x 1 = 10 మా.**

1. సుమతీ శతకం రాసింది ఎవరు?

   (A) వేమన (B) బద్దెన

   (C) భర్తృహరి (D) ఏనుగు లక్ష్మణ కవి

2. గురజాడ రాసిన నాటకం ఏది?

   (A) కన్యాశుల్కం (B) దిద్దుబాటు

   (C) ముత్యాల సరాలు (D) నీలగిరి పాటలు

3. విల్లా ఇది కొండా ! అని తల్లడపడింది ఎవరు?

   (A) రాముడు (B) విశ్వామిత్రుడు

   (C) రాకుమారులు (D) జనకుడు

4. బదరికావనంలో ఉన్న కాసారం పేరేది?

   (A) నిత్యాపం (B) సారోదం

   (C) కొక్కెర (D) కొలను

5. "ఆ పాత మధుర" మైనది ఏది?

(A) సంగీతం (B) నాట్యం

(C) సాహిత్యం (D) శిల్పం

6. తెలుగును "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అన్నదెవరు?

(A) పాశ్చాత్యులు (B) మహమ్మదీయులు

(C) ఆంధ్రులు (D) చైనీయులు

7. దేశ స్వాతంత్ర్య సాధనకు బాపూజీ వాడిన ఆయుధం ఏది?

(A) ధనుర్బాణాలు (B) రథం

(C) బాహువులు (D) సత్యాగ్రహం

8. ప్రథమాంధ్ర కవయిత్రి ఎవరు?

(A) మొల్ల (B) రామభద్రాంబ

(C) తిమ్మక్క (D) రంగాజమ్మ

9. పార్వతిని అలంకరించింది ఎవరు?

(A) అప్సర (B) తుమ్మెదలు

(C) సరస్వతి (D) శివుడు

10. విజయనగర సామ్రాజ్య స్థాపన జరిగిన సంవత్సరం ఏది?

(A) 1226 (B) 1336

(C) 1436 (D) 1546

11. గిరిజనుల సంస్కృతిని వివరించండి. **5**

లేదా

ప్రహ్లాదుడి చదువును గురించి రాయండి.

12. దుర్గాభాయి చేసిన సంఘసేవను వివరించండి. **5**

**లేదా**

శ్రీరాముడు శివుని విల్లు ఎక్కుపెట్టిన విధం తెల్పండి.

13. ఆంధ్రుల శిల్ప కళల గురించి రాయండి. **4**

లేదా

శివ తాండవాన్ని గురించి రాయండి.

14. పర్యావరణ పరిరక్షణ ఎలా చేస్తారు? **4**

**లేదా**

రాయప్రోలు కవిత్వాన్ని గురించి రాయండి.

15. ఎండ్రి కొంగను ఎలా చంపింది? **4**

**లేదా**

సాంకేతిక విప్లవం సమాచార రంగంలో ఎలా వచ్చిందో తెల్పండి.

16. కింది వాటిల్లో ఆరింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **6 x 3 = 18**

అ. శాస్త్ర దృష్టి అంటే ఏమిటి?

ఆ. గిరిజనుల వేషధారణ

ఇ. కొంగ తపస్సు చేసిన విధానం

ఈ. రాయడం అవసరం ఏమిటి?

ఉ. గరుత్మంతుడు యుద్ధం చేసిన విధం ఏది?

ఊ. తెలుగు భాష గొప్పతనం ఏది?

ఎ. గాంధీజీ గురించి రాయండి.

ఏ. తుల్య భాగ జననం గురించి రాయండి.

ఐ. జానపద క్రీడల గురించి రాయండి.

ఒ. పర్యావరణం అంటే ఏమిటి?

17. కింది పద్యాల్లో ఒక దానికి ప్రతి పదార్థం, తాత్పర్యం రాయండి. **5**

(A) భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తార హారముల్
భూషిత కేశ పాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్
భూషలుగావు, పూరుషుని భూషితు జేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సు భూషణము భూషణముల్ నశియించు నన్నియున్ !

(B) నాలో ఆంధ్ర సరస్వతీ పద సువర్ణ స్వచ్ఛ మంజీర నా
దాలన్ నింపి కవిత్వ భూరుహ సుమాంతర్ బంభరీ గీతికా
జాలమ్మున్ బలికించి మించి తెలుగున్ జండాలు దిగ్భిత్తికా
గ్రాలన్ గ్రాలగ ఇల్లు చేరినది ఆంధ్రశ్రీ మహాలక్ష్మి యై

18. పార్వతీశం బాల్యం గురించి రాయండి. **5**

లేదా

పార్వతీశం నిడదవోలు స్టేషనులో అనుభవాలు రాయండి.

19. మార్సెల్సు హోటల్లో పార్వతీశం అనుభవాలేవి? **4**

లేదా

పార్వతీశం తన లగేజీ చైనుకు కట్టడం వల్ల జరిగింది రాయండి.

20. కింది వాటిల్లో రెండింటికి సంక్షిప్తంగా జవాబులు రాయండి. **2 x 3 = 6**

(A) పార్వతీశానికి మిత్రుడు ఇచ్చిన సలహా ఏది?

(B) మొక్కపాటి గురించి రాయండి.

(C) చెన్నపట్నం సత్రంలో పార్వతీశం అనుభవాలు ఏవి?

21. కింది అంశాల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. **3**

(A) ఉపకార వేతనాలకై సంక్షేమ శాఖాధికారికి విన్నపం

(B) గ్రామ పారిశుద్ధ్యం గురించి అధికారికి వినతి

(C) బస్సు సౌకర్యం కోసం సంబంధిత అధికారికి అర్జీ

**22.** కింది పద్యానికి భావం రాయండి. **3**

(A) ఉపకారికి ఉపకారము

విపరీతము కాదు సేయ వివరింపంగా

అపకారికి ఉపకారము

నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ

**లేదా**

(B) కింది గద్యము చదివి, దానికిందున్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

తెలుగు వారి పండుగలలో సంక్రాంతి ఒకటి. ఇది మూడు రోజుల పండుగ. సంక్రాంతి పంటల పండుగ. ఇది ధనుర్మాసంలో వస్తుంది. ఆ నెల ఇళ్ల ముందు రంగవల్లులు కళకళలాడుతుంటాయి.

ప్రశ్నలుః

(A) సంక్రాంతి ఎన్ని రోజుల పండుగ?

(B) సంక్రాంతి ఏ నెలలో వస్తుంది?

(C) రంగవల్లులు ఎక్కడ కనబడతాయి?

**23.** కింది నుడికారాల్లో రెండింటి అర్థాలు వివరించి, వాక్యాల్లో ప్రయోగించండి. **2 x 2 = 4**

(A) అ) తెల్లబోవు ఆ) కాలికి బుద్ధి చెప్పు

ఇ) కాకతాళీయం ఈ) చేయి చేసుకొను

**లేదా**

(B) కింది పదాల్లో రెంటిని ఉదాహరణలతో వివరించండి.

అ) అచ్చులు ఆ) ఊష్మాలు

ఇ) సంధి ఈ) క్రియ

**24.** యమకం లేక ఉత్ప్రేక్ష అలంకారాన్ని వివరించండి. **2**

**25.** ఉత్పల మాల పద్య లక్షణాలు తెల్పండి. **3**

లేదా

'విశ్వదాభిరామ వినుర వేమ' - ఈ పాదానికి గణాలు గుర్తించి, ఇది ఏ పద్య పాదమో తెల్పి, యతిని గుర్తించండి.

**26.** కింది వాటిల్లో 2 సమాసాలు వివరించండి. **2**

(A) ప్రతి దినం (B) ఎర్ర కలువ

(C) చెరువు నీరు (D) ముక్కంటి

**27.** కింది వాటిల్లో రెంటికి సంధి కార్యాలు వివరించండి. **2**

A. అ. స్వల్పం ఆ. ఏకైక

ఇ. పెంచుమన్నా ఈ. రామాలయం

లేదా

B. 'ఆకసంలో చంద్రుడు తెల్లగా ప్రకాశిస్తున్నాడు.' - ఈ వాక్యంలో ఉన్న భాషా భాగాలు గుర్తించండి.

**28.** కింది వాటిల్లో ఒక్క దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1**

అ. గిరిజ ఆ. ఖగం

ఇ. భూజం ఈ. నృపాలుడు

**29.** కింది పదాలకు ప్రకృతి - వికృతులు రాయండి. **2**

అ. పుణ్యం ఆ. సిరి

ఇ. విష్ణువు ఈ. దవ్వు

**30.** కింది వాటిల్లో రెంటికి రెండేసి నానార్థాలు రాయండి. **2**

(A) అ. శరం ఆ. జలజం

ఇ. హరి ఈ. పాలు

**లేదా**

(B) కింది వాటిల్లో రెంటికి పర్యాయ పదాలు రాయండి.

అ. మిత్రుడు ఆ. తనూజుడు

ఇ. ప్రసూనం ఈ. కరం

**31.** మీ పాఠ్యాంశాలు ఆధారంగా కింది ఖాళీలు పూరించండి. **3**

అ. అమ్మాయని ............... మడుగని నోరున్

ఆ. భిన్నత్వంలో ............. చాటేవి మన పండగలు.

ఇ. శాస్త్ర దృష్టి ............. దృష్టి లాగా విశాలమైనది కాదు

**32.** కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి. **3**

అ. తైలం

ఆ. నామం

ఇ. అదను

ఈ. ఉత్సవం

ఉ. ఘర్మం

ఉ. హరుడు